# నన్నిలా బ్రతకనీ!!

## — వాల్మీకి వీరనాగలక్ష్మీకుమార్

సుందర్రావు గ్రాడ్యుయేటు. రెండేళ్ళుగా గవర్నమెంటు ఉద్యోగానికి ప్రయత్నించివిసిగిపోయాడు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టినవాడు కాబట్టి కనీసం ప్రయివేటు ఉద్యోగం వెతుక్కోక తప్పదు. బికాం సెకండు క్లాసులో పాసయ్యాడు కాబట్టి లోకల్ వలుకుబడితో మోటారు స్పేరుపార్టుల కంపెనీలో ఎక్కౌంటెంటుగా నెలకు రెండువందల యాభైరూపాయల జీతానికి కుదిరాడు.

పేరుకు తగ్గట్టు అంత సుందరంగా లేకపోయినా బాగానే ఉంటాడు. చామన ఛాయతో బలంగా ఉంటాడు. అంత పొడుగూకాదు, పొట్టికాదు, కొనదేరిన ముక్కు పట్టుదలను సూచిస్తుంది. ఉంగరాల జుట్టును వెనక్కితోసుకోలేక అస్తమానం చిరాకు పడుతుంటాడు. ఒత్తైన మీసాలు చక్కగా అందంగా కత్తిరించుకొంటాడు. ఉన్న డ్రస్సుల్లో శుభ్రంగా నీట్‌గా ఉంటాడు.

సుందర్రావుకు కథలు, కవితలు రాయడం తప్ప ఇతర హాబీలేమీలేవు. కాలేజీ మాగజైన్లనుంచి కొన్ని ప్రముఖ పత్రికల వరకూ అతని ఆరు కవితలూ, నాలు కథలూ విసిరినట్లు ప్రచురింపబడ్డాయి. ఈ మధ్యనే సంవత్సరం నుంచీ వ్రాస్తున్న కవితలుకాని, కథలుకాని క్వాలిటీ బాగుండలేదంటూ తిరుగుటపాలో రెగ్యులర్‌గా రావడంచూసి మనశ్శాంతి కోసం క్రొత్తగా సిగరెట్లు కాల్చడం అనేది తన రెండవహాబీగా చేర్చుకున్నాడు. ప్రచురితమైన కథలూ, కవితలు కాలూకుపారితోషకంమాట దేవుడెరుగు! స్నేహితుల కిచ్చిన పార్టీలకు మాత్రం చాలా ఖర్చయింది. ఈ మధ్య స్నేహితులు కూడా కథలు తిరిగొస్తున్నందుకు తమ సానుభూతిని తెలియజేస్తుంటే దుఃఖం ముంచుకొస్తోంది. ఈసారి బ్రహ్మాండమైన ప్లాటు వేసుకొని ఏకంగా నవల రాద్దామనే దృఢ నిశ్చయంతో ఉన్నాడు.

అదేసమయంలో ముఖ్యస్నేహితుడు, నిరుద్యోగి అయిన రాజు ఇచ్చిన సలహా విని భయంతో నోరు తెరిచాడు!!

* * *

కాలు కాలకుండానే, కాలుగాలిన పిల్లిలా ప్రవర్తిస్తున్న సుందర్రావుని చూసి వాళ్ళింట్లో సభ్యులు కొంచెం కంగారుపడ్డారు. ఆ సమయంలో ఒకసారి సుందర్రావు తల గోడకి తపీమని కొట్టుకొని స్పృహ కోల్పోయినంత పనయింది. తల విదిలించుకొని కుటుంబ సభ్యులవంక కోపంగా చూశాడు. ఇదంతాగమనిస్తున్న సుందర్రావు బామ్మ వీడికి త్వరగా పెళ్ళిచేయకపోతే, వాడికి ఈ పరధ్యానంపోదు అని గట్టిగానే గొణిగింది. అది విన్న సుందర్రావు బామ్మవంక మరింత కోపంగా చూసి చెప్పులు టకటకలాడించుకుంటూ బయట కెళ్ళిపోయాడు.

* * *

స్నేహితుడు రాజు ఇచ్చిన సలహా సుందర్రావు మనసులో చెప్పుకోదగ్గ సంచలనమే సృష్టించింది. పడుపువృత్తిలో జీవించే వేశ్యల జీవితాలపై కథ వ్రాస్తే బ్రహ్మాండమైన పేరు వస్తుందనీ కాని ఎక్స్‌పెరిమెంటల్‌గా వెళ్ళి శోధించివట్లయితే కథకు కావలసిన మంచిప్లాటు దొరుకుతుందనీ, సుందర్రావు కథను అన్ని భాషల వాళ్ళు అనువదించటానికి అనుమతి కోరడమే కాకుండా, సినిమా నిర్మాతలు కథను కొనుక్కోడానికి క్యూలో నిలుచున్నా ఆశ్చర్యపోనక్కర్లేదనీ, రాజు చెప్తున్నపుడు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవడం నిజమేగానీ, అనుభవపూర్వకంగా వేశ్యలజీవితాలను తెలుసుకొంటేనే అది సాధ్యమగును అన్నపుడు మాత్రం సుందర్రావు భయంతో నోరు తెరిచాడు. అంతేగాక స్నేహితుడు రాజుపై కోపంగా చూస్తూ, 'కథకు ప్లాటుకోసం నా శీలాన్నే బలిమ్మంటావా?' అని సుందర్రావు అడిగినపుడు ఓరి పిచ్చివాడా అన్నట్లు చూసి— "నువ్వేం శీలాన్ని కోల్పోనక్కరలేదు. డబ్బులిచ్చి వాళ్ళ జీవితగాధల్ని తెలుసుకోవచ్చు! నువ్వేం భయపడకు! నువ్వెలా ప్రవర్తించాలో నేను వివరిస్తాను" అంటూ రాజు పార్కుకు లాక్కెళ్తుంటే సడన్‌గా రాజు కృష్ణుడై గీత బోధిస్తున్నట్లు కనిపించేసరికి మంత్రముగ్ధుడిలా అనుసరించాడు సుందర్రావు.

* * *

రాత్రి తొమ్మిదిన్నర. రాజు చెప్పిన ప్రకారం అదే సందులోకి రెండుసార్లు వెళ్ళాడు. అక్కడన్నీ సంసారపు కొంపల్లాగే ఉన్నాయి. అప్పటికే సుందర్రావుని కొందరిళ్ళవారు అనుమానంగా చూసేసరికి గుండెల్లో దడ పుట్టింది. ఎందుకొచ్చిన గొడవరా అనుకొంటూ పోదామనుకునేసరికి, పదివన్నెండేళ్ళ కుర్రాడు ప్రక్కకొచ్చి 'రండి సార్! మంచి పిట్టలున్నాయి' అని గమ్మత్తుగా అడిగేసరికి, ఏం చెప్పాలో తెలియక వాడివెనకే బయలుదేరి సన్నటి సందుద్వారా లోపలికి వెళ్ళేసరికి కుడిప్రక్కగా ఒక పెద్ద వరండాలోకి వచ్చాడు సుందర్రావు. పాపని పిల్చుకొస్తానని వెళ్ళిన కుర్రాడు లోపల్నుంచి వచ్చిన స్థూలకాయాన్ని చూసి సుందర్రావు హడలిపోయాడు. బహుశా ఈమే ఈ కంపెనీకి మేనేజరుఅయిఉంటుంది.

వచ్చిన అమ్మాయి వంక పరిశీలనగా చూశాడు. సన్నగా వుంది. గులాబీ రంగు ఖరీదైన చీర శరీరం రంగుతో మ్యాచ్ అయి ఆకర్షణీయంగా ఉంది. నల్లని కాటుక విశాలంగా పెట్టిన మూలంగా పెద్దకళ్ళు ఇంకా విశాలంగా కన్పిస్తున్నాయి, మెడలో రోల్డుగోల్డు ఒంటిపేట గొలుసు....



అనుకున్నాడు. ఆమెకి ఊపిరి ఏలా ఆడుతుందో అన్న డౌట్ వచ్చింది. నవ్వినపుడు ఆమె గారపట్టిన పళ్లు, ఆ పళ్ళ మధ్యసందులు చూపి చాలా అసహ్యమేసింది సుందర్రావుకి

చుట్టూ గోడలన్నీ కిళ్ళీ మరకలు, అవేంటో మరకలతో నిండివున్నాయి. చవకబారు సెంటు వాసన, అన్ని రకాల పువ్వుల వాసనే కాకుండా అదో రకమైన ఎప్పుడూ ఎరుగని ఆ వాసన

కలసి కలగాపులగ్గంగా సుందర్రావు ముక్కుల్ని బద్దలు చేస్తోంది. కుడిచేతిలోవున్న డైరీఏడమ

చేతిలోకి మార్చుకుని కర్చీపుతీసి ముక్కుకి అడ్డం పెట్టుకున్నాడు.

లోపల్నుంచి అమ్మాయిల నవ్వులు, కేకలు బూతులు.... ఈ వాతావరణం చూసిన సుందర్రావు రెండు చేతులూ విపరీతంగా వణుకుతుంటే.... పాప చూపించిన కుర్చీలో చతికిలబడ్డాడు వెంటనే. సుందర్రావు వెనకవైపుగా వున్న గదిలోంచి బకెట్ తన్నుడు, పీకు చప్పుడు. అంతలో చిన్నగా నగలుపోతూ వేసిన స్త్రీ కేక. మరొక గదిలో అనుకుంటా ఎవరో త్రాగుబోతు! ఏంచేశాడో ఏమో! సడన్‌గా తలుపు తీసి లంగా, జాకెటుతో పారిపోయి బయటికొచ్చిన అమ్మాయి. వెనకాలే తూలుతూ బూతులు తిడుతూ. వచ్చిన త్రాగుబోతుని చూచి, సుందర్రావుకి పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. ఇదంతా మామూలే అన్నట్లు, ఎవరో మధ్యవయస్కుడు. తాగుబోతుకు సర్దిచెప్తున్నాడు.

ఇంతలో సుందర్రావు కెదురుగా ఆరుగురు అమ్మాయిలు కిలకిలలతో వచ్చి నిలబడ్డారు. ఆ ఆరుగురు వివిధ కోణాల్లో, ఫోజుల్తో నిలబడి సుందర్రావుని చూస్తుంటే కాళ్లల్లో వణుకు క్రమక్రమంగా పైకివచ్చి అమాంతంగా కుర్చీలోంచి లేచి నుంచొన్నాడు. ఆ ఆరుగురూ రకరకాలుగా తనని కొరుక్కు తినేట్లుగా చూస్తుంటే చచ్చేటంత సిగ్గేసింది.

'మీకెవరు కావాలో త్వరగా చూసుకోండి. పాసింజరు వచ్చే టైమయింది' అన్నది పాప. సుందర్రావు పరిస్థితి ఒకమ్మాయి కనిపెట్టేసిందో ఏమో! తనవంక చూస్తూ నవ్వుతూ ప్రక్కనున్న అమ్మాయి చెవిలో ఏదో గుసగుసలాడింది. ఆ అమ్మాయి పెద్దగా నవ్వుతూ జారిపోయిన పైటనుకూడా పైకి వేసుకోవడంలేదు. ఈ సమయంలో అక్కడ స్నేహితుడు రాజు గాని ఉన్నట్లయితే వాడి పీక పిసికి అవతల పారేసేటంత కోపంకూడా వచ్చింది సుందర్రావుకి.

వెనక్కి వెళ్ళిపోదామనుకున్నాడు కానీ, లోపలికి వెళ్ళినవాళ్ళు వెనక్కి వెళ్ళిపోకూడదని వుంచినవాళ్ళు కారని, బూతులే కాకుండా ఒక్కొక్కసారి వాళ్ళ రౌడీలచేత తన్నించి డబ్బు అన్నీ లాక్కుని బయటకు పంపుతారనీ' రాజు చేసిన హెచ్చరిక గుర్తొచ్చి నిబ్బరంగా ఆగిపోయాడు. ఏదో చెప్పబోతున్న పాపని 'ఎవరినైనా సరే' అని కుర్రాడు చూపించిన గదిలో కెళ్ళి కూర్చున్న సుందర్రావు ఒక్కసారిగా గాలిపీల్చి వదిలాడు. గది అంతా పరిశీలనగా చూశాడు. పాతిక క్యాండిల్స్ బల్బు మాసిపోయి డిమ్‌గా వెలుగుతోంది. గుమ్మానికి కుడివైపుగా గోడకి పెద్ద సైజు అద్దం ఉన్నది. అసలు రూపాన్నిమార్చి కొంచెం భయపడేట్టుగా చూపడం దాని ప్రత్యేకత. ఆస్పత్రుల్లో వుండే ఇనుప మంచము లాంటిది ఒక ప్రక్కగా ఉన్నది. దాని మీద పరుపు (మెత్తగా ఉండదు) దానిపై దుప్పటి మాసిపోయి. దానిపై ప్రపంచదేశాల మ్యాపుల్లాంటి మరకలు ఆశ్చర్యంగా గమనించాడు 'నా వల్ల కాదు' అన్న సౌండ్‌తో అరుస్తున్న పూర్వకాలం సీలింగ్ ఫ్యాను దడదడలాడుతూ ఎవరిమీద పడనా అన్నట్లు చూస్తోంది. గదికి ఒక మూలగా తూముదగ్గర తుప్పుపట్టి ఉన్న బకెట్‌లో సగం నీళ్ళున్నాయి. బకెట్ ప్రక్కగా



లాభం?

ఫ్యాక్టరీలో ఇన్‌స్పెక్షన్ జరుగుతోంది.

"వర్షముల వలన లాభమేమిటి? అడిగారు ఇన్‌స్పెక్టర్‌గారు

ఫ్యాక్టరీ బిల్డింగ్ శిథిలావస్థ దృష్టిలో వుంచుకున్న గోపీ-

"ముఖ్యముగా సెలవులు లభించును" అని చెప్పాడు వినయంగా

-ఎస్.ఎన్. రాజారావు (రైల్వేకోడూరు)

పాతది ఎప్పోవారి ఖాళీ పెట్రోల్ డబ్బా చెంబుకు బదులుగా ఉన్నది. ఒకవైపు గోడకు పైభాగంలో నున్న వెంటిలేటరు దోమ కూడా దూరబడ్డానికి వీల్లేకుండా అట్టతో బిగించి మూసేశారు. ఒకరకమైన వాసన గదంతా ఆవరించి ఉన్నది.

ఇంతలో పాప అనబడే స్థూలకాయం గుమ్మం దగ్గర కొచ్చి పళ్ళికిలించింది. ఉలిక్కిపడి అద్దాన్ని కెదురుగా నున్న కుర్చీలోంచి లేచాడు.

"ఒక గంట సేపుంటారా"

సుందర్రావు గుండె గొంతులో కొచ్చింది. తల అడ్డంగా ఊపాడు.


'ఇరవై ఇవ్వండి' జేబులోంచి ఇరవై నోటు తీసి ఇచ్చాడు.

"ఓసే మేరీ నువ్వొచ్చి ఉండవే" అంటూ అలవోకగా ఒకచూపు విసిరి తన శరీరాన్ని వెనక్కి కదిలించింది.

సుందర్రావు గుండెలు అతివేగంగా కొట్టుకుంటున్నాయి. మరుక్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం. తలుపులు వేస్తున్న చప్పుడుకు వెనక్కి తిరిగి చూశాడు. మేరీ లోపలికొచ్చి తలుపులు గడియ పెడుతోంది. గొంతు తడారిపోయింది. ముచ్చెమటలతో షర్టు చాలా వరకు తడిసిపోయింది. ఏదో చెప్పాలని ఆతృత! చెప్పలేని నిస్సహాయత! క్షణక్షణానికీ కాళ్ళల్లోని వణుకు వేగం హెచ్చుతోంది. వెనక్కి తిరిగి మేరీ ఒక కొంటె చూపు విసిరింది. అంతే! సుందర్రావు చేతిలోని డైరీ క్రింద పడిపోయింది. ఒంగి తీసుకున్నాడు.

మేరీ బొద్దుగా ఉంది. చామనఛాయ పసుపు రంగు నైలాన్ చీర. అదే రంగు బ్లౌజు.

అనుమానం — పండరినాథ్





## కాబోయే భర్త

"నాకు కాబోయే భర్త అందంగా వుండాలి. బాగామాట్లాడాలి. జోక్స్ వేయాలి ఆపమనగానే తక్షణ ఆపేయాలి రాత్రి వేళల్లో బయటికిపోకూడదు...!" చెబుతోంది రాగిణి

"అమ్మా... క్షమించు. నీకు కావాల్సింది భర్త కాదు, టీవీ సెట్"

—ఈశ్వరి (హైద్రాబాద్)

బొడ్డు కన్పించేటట్లు చీర కట్టింది. బొద్దుగా ఉండటం వల్ల, బిగించి కట్టడం వల్ల నడుముకి అప్రక్క ఈ ప్రక్క కండరాలు ఉబ్బి ఉన్నాయి. ఎవరినైనా ఆకర్షించగలిగే రూపం.

తన డ్యూటీ ప్రకారం మంచం మీద కెళ్ళి పైట తొలగించబోతూ చూసింది సుందర్రావు వంక. చలిజ్వరం వచ్చినవాడిలా కింద నుంచి పైదాకా వణుకుతున్నాడు. కళ్ళలో భయం స్పష్టంగా కనిపిస్తోంది.

"ఇంత భయపడే వారు ఎందుకొచ్చారిక్కడికి?" దగ్గరగా వస్తూ అడిగింది మేరీ షర్టు చెమటతో తడిసిపోవడం చూసి పెద్దగా నవ్వింది.

"త్వరగా ఉంటారా? ఉండరా?"

గుడ్లప్పగించి అలాగే చూస్తున్నాడు సుందర్రావు అర్థంకాక. మంచినీళ్ళ కోసం సైగ చేశాడు. మూలగా నున్న స్టూలు పైనున్న కూజాలోంచి నీళ్ళు వంచి గాజు గ్లాసుతో తెచ్చింది. ఒక్క గుక్కలో నీళ్ళన్నీ తాగేశాడు స్థిమితపడుతూ కుర్చీలో కూర్చున్నాడు. దగరకొస్తున్న మేరీని 'వద్దు. దగ్గరకు రాకు! నువ్వలా కూర్చో!' తనగొంతు తనకే విచిత్రంగా విన్పించింది.

'నేనొక రచయితను, నిన్ను కొన్ని ప్రశ్నలడుగుతాను. వాటికి జవాబులు చెప్తే వెంటనే వెళ్ళిపోతాను' పాఠం వప్పగించినట్లు, ఎవరో తరుముకొస్తున్నట్లు చెప్పాడు.

"నీ పేరు?"

"మేరి"

"మీదే ఊరు?"

"రాజమండ్రి"

"నువ్వెంతవరకూ చదువుకున్నావు?"

"ఎనిమిదో తరగతి"

"నీకు పెళ్ళయిందా?"

"అయింది ... కానీ మేమిద్దరం విడిపోయాం"

"నువ్వు నీ భర్తనొదిలేశావా? నీ భర్త నిన్నొదిలేశాడా?"

"నేనే వదిలేశాను"

"కారణం?"

"ధాన్యం బ్రోకరుగా సంపాదించిన దంతా త్రాగుడు, పేకాట, ముండలకు తగలేస్తున్నాడు"

"ఈ వృత్తిలో నువ్వు రోజుకెంత సంపాదిస్తావు?"

"ఒకరోజు ఎక్కువ ఉండొచ్చు. ఇంకో రోజు తక్కువ వుండొచ్చు"

"నీ జీవితాశయం ఏమిటి?"

చిరాకుగా చూసింది మేరీ. "ఏమీ లేదు"

ఎన్నో అడగాలనుకున్న ప్రశ్నలన్నీ మరచిపోయాడు. ఐదు రూపాయలు తీసి మేరీచేతిలో పెట్టి థాంక్స్ చెప్పి బయటపడ్డాడు.

* * *

ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిరుత్సాహపడకుండా పరిశోధన మానవద్దనీ. స్నేహితుడు రాజు ఇచ్చిన సలహా మేరకు నాల్గురోజులు పోయాక ఈసారి మరింత ధైర్యంతో తాయారు కంపెనీలోకి అడుగుపెట్టాడు.

మానేజరులా కీర్తింపబడే తాయారును చూచి, మనసులో పాపను. తాయారును త్రాసులో అటూ ఇటూ నుంచేబెడితే తాయారే క్రిందకి మొగ్గడం చూచి, ఆశ్చర్యపడబోయు, ఇంతే గామోసు అనుకున్నాడు సుందర్రావు.

ఎదురుగా నిలబడిన ఐదుగురమ్మాయిల్లో ఎర్రగా- అందంగా, చలాకీగా కన్పించిన అమ్మాయిని సెలక్టు చేసుకొని రూములో కెళ్ళి కూచున్నాడు. ఏమైనా తన ధైర్యానికి తనే అభినందించుకున్నాడు. అయినా ఎందుకోగాని దడపుడ్తూనే వుంది.

వచ్చిన అమ్మాయి వంక పరిశీలనగా చూశాడు. సన్నగా వుంది. గులాబీ రంగు జరీదైన చీర శరీరం రంగుతో మ్యాచ్ అయి ఆకర్షణీయంగా ఉంది. నల్లని కాటుక విశాలంగా పెట్టిన మూలంగా పెద్దకళ్ళు ఇంకా విశాలంగా కన్పిస్తున్నాయి. మెడలో రోల్డుగోల్డు ఒంటిపేట గొలుసు అసలైన బంగారం


మీ తెలివితేటలు ఉపయోగించుకోండి
బహుమతులను గెలవండి

1వ బహుమతి
రు. 2,000
నగదు
ఇంకా ఎన్నో
ఆకర్షణీయమైన బహుమతులు


2వ బహుమతి
టేప్ రికార్డర్ లేదా
రు. 1000 నగదు

3వ బహుమతి
పుస్తకాలు లేదా
జపాన్ మోడల్
ట్రాన్సిస్టర్
(మొదలు ధరలు)



ఢిల్లీ న్యాయపాలనా పరిధిక లోబడి ఉంటుంది. EXAMPLE

2 + 17 + 14 + 5 = 38
12 7 8 11
9 10 13 6
15 4 3 16



మీరు చేయవలసింది నమూనాలో చూపించిన విధంగా తెల్ల కాగితం మీద పదహారు ఖాళీ గళ్ళు తయారు చేయండి. నిలువుగా, అడ్డంగా, వాలుగా కూడితే మొత్తం 42 (నలభై రెండు) వచ్చేందుకు వీలుగా 3 (మూడు) నుంచి 18 (పద్దెనిమిది) వరకు అంకెలను వాడండి. ఈ అంకెలను ఒకసారి మాత్రమే వాడాలి. ఫలితం తెలిసిన వెనువెంటనే, పోస్టేజి, పేకింగ్ ఖర్చులకు డబ్బు డిపాజిట్ చేయువలసిందిగా విజేతలకు తెలియపరుస్తారు. ఒక కుటుంబం నుంచి ఒక్క ఎంట్రీ మాత్రమే స్వీకరిస్తారు. మొట్టమొదటగా అందిన ఎంట్రీకి రు. 101/- నగదు బహుమతి ఇస్తారు. ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా ఎంట్రీలు అందాలి.

NATIONAL BOOKS (TL) East Park Road, Karol Bagh, New Delhi-5.

తన్ని ఎక్కువగా మెరుస్తోంది. చెవులకున్న పెద్ద పెద్ద రింగులు తమాషాగా కదుల్తున్నాయి. ఒళ్ళు విరుచుకొని అద్దంలో చూసుకొంటు న్నది ఆమె.

"నీ పేరు?"

"బేగం" తల తిప్పకుండానే జవాబిచ్చింది

చీరంతా విప్పి సలిగిపోతోందనేమో! పొందికగా కుర్చీమీద పెట్టింది. కళ్ళు తిరిగి నంత పనయింది సుందర్రావుకు ఆ సీన్.

"నేనొక రచయితను. పెద్ద నవల రాద్దా మనుకుంటున్నాను. నేనడిగిన ప్రశ్నలకు జవా బులు తెల్సుకొని నే వెళ్ళిపోతాను"

ఆశ్చర్యంగా చూసింది బేగం.

"ఎన్నాళ్ళగానువ్వీవృత్తిలో జీవిస్తున్నావు?"

"ఈ కొద్దిపాటి టైమ్‌ని పాడు చేయక ఖుషీ చేసి వెళ్ళిపోండి" కొంటెగా చూసింది.

"నేనలాంటి వాడ్ని కాదు. నేనడిగినప్రశ్న లకు సమాధానాలిస్తే నీకు మళ్ళీ డబ్బిస్తాను. నువ్వు ఈ వృత్తిలోనికి రావడాన్కి బలమైన కారణం?"

"న్యాయాన్ని రక్షించవలసిన పోలీసులే నేను ఈ స్థితికి దిగజారడాన్కి కారణం!"

ఆసక్తిగా చూశాడు సుందర్రావు.

"రెండు సంవత్సరాల క్రితం అంటే నేను పంతొమ్మిదోఏటలో నేను ఒంటరిగా రెండో ఆట సినిమా కెళ్ళి పోలీసుస్టేషన్ వైపుగా వస్తుంటే. తప్పత్రాగివున్న ఇద్దరు పోలీసులు నన్ను బలవంతంగా స్టేషన్‌లోకి ఈడ్చుకెళ్లారు మొత్తం ముగ్గురు పోలీసులు, ఒక రాత్రి చేతుల్లో నేను బలయ్యాను. ఊరంతా గుప్పు మంది. అందరూ, చివరికి ఇంట్లో వాళ్ళు కూడా నన్ను హీనంగా చూడ్డం మొదలెట్టారు. పోలీసులు నన్నొక వ్యభిచారిణిలా ఆధారాలు సృష్టించారు. ఇంత అల్లరి జరిగిన తర్వాత నేను మా ఇంట్లో వాళ్ళకు ముఖం ఎలా చూపను? ఎవరికీ చెప్పకుండా పారిపోయి రెండు సంవత్సరాలుగా ఈ వృత్తిలో జీవి స్తున్నాను" ఆమె గొంతులో విషాదజీర. కానీ అంతలోనే వెంటనే నవ్వగల ఆమె మన స్తత్వాన్ని అభినందించకుండా ఉండలేక పోయాడు సుందర్రావు.

సుందర్రావు మనసు పాడయింది. డైరీలో నోట్ చేసుకుంటున్న సుందర్రావు దగ్గరకు బేగంరావడం గమనించలేదు. బేగం తన రెండు చేతుల్తో సుందర్రావుజుట్టుని మెల్లగా నిమిరింది. ఎన్నడూ ఎరుగని మెత్తనిస్పర్శ శరీరాన్కి తగుల్తుంటే వారించలేకపోయాడు. శరీరంలో అలజడి, అనుభూతి, పులకింతతో సతమతమయ్యాడు. నవ్వుతున్న బేగం పలు వరుస ఆడిమ్‌లైట్‌లో కూడా తళుక్కున మెరి సింది. అతి కష్టంమీదచూపు మరల్చుకున్నాడు

"నీ జీవితాశయం ఏమిటి?"

"ఈ శరీరం విటులకు ఎంతవరకూ ఉప యోగపడ్తుందో, అంతవరకూ ఖుషీగా బ్రతికి తర్వాత ఈ శరీరాన్ని అల్లా దగ్గరకు తీసుకు పోవడమే"

సుందర్రావు మనసు చివుక్కుమంది అప్రయత్నంగా కళ్ళల్లోచేరిన కన్నీటిపొరవల క్షణకాలం అంతా మసగ్గా కన్పించింది.

పది రూపాయలనోటుతీసి బేగంచేతిలో పెట్టాడు. తిరస్కరించింది. "నన్ను అనుభ వించకుండానే మీరు ఇచ్చింది తీసుకోవడం నా మనసొప్పదు" పోనీ ఐదు రూపాయలైనా తీసుకోమని బలవంతంచేశాడు. అయితే ఉండండి అంటూ దగ్గరగావచ్చి అమాంతంగా సుందర్రావుని. కౌగలించుకొని గట్టిగా ముద్దు పెట్టి "ఇంకెప్పుడూ ఇలారావద్దు" అంటూ డబ్బు తీసుకొని తలుపు గడియతీసి బయటకు వెళ్ళిపోయింది బేగం.

నిముషకాలం నిశ్చేష్టుడై బరువైన అడుగు లతో ఇంటికి బయులుదేరాడు

* * *

సుందర్రావు మనసులో తీవ్ర సంఘర్షణ. బేగం సమక్షంలో ఎంతహాయిని పొందాడో, ఒక్కమాటలో ఆమెచేసిన హెచ్చరిక సుంద ర్రావును ఆలోచింపజేస్తున్నది. మూడురోజులు వెళ్ళకుండా తను గడిపినందుకు ఆశ్చర్యపోతూ ఏమైనాసరే ఆ రోజైనా తప్పకుండా వెళ్ళాలను కొన్నాడు.

ట్రిమ్‌గా తయారై వెళ్ళిన సుందర్రావుకు బేగం ఇంకో ఊరువెళ్ళిపోయిందనితెలిసి, సుందర్రావు మనసును దిగులు ఆవరించింది.

ఎదురుగా నుంచొన్న అమ్మాయిలతో సంబంధంలేకుండా, దూరంగా నుంచొని వెకిలి చేష్టలులేకుండా సింపుల్‌గా అందంగా ఉన్న ఆ అమ్మాయిని పంపమని రూములోకెళ్ళా.. బేగంలా అందంగాఉన్నా ఆ చలాకీతనం మాత్రంలేదు. ఆమె కళ్ళల్లో దిగులు. ముఖంలో నిశ్చలత. చీరకట్టుడు విషయంలోనూ, మేకప్ విషయంలోనూ విటులను ఆకర్షించాలనే



## రండి

ఓ రోజు రాత్రి

పదిగంటల సమయం—

సుబ్రహ్మణ్యంకి గొంతు వాచి విపరీత మైన బాధ కలిగింది

"ప్రక్కింట్లో డాక్టర్‌గారున్నారుగా.... వెళ్ళి రండి" పంపింది సుశీల

ప్రక్కింటికెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు సుబ్రహ్మణ్యం.

డాక్టర్ భార్య తలుపు తీసింది

సుబ్రహ్మణ్యం వాచిన గొంతుమీద చెయేసి, మెల్లిగా "డాక్టర్‌గారున్నారా"? అడిగాడు.

"లేరు....లోపలికి రండి" అందామె వెంటనే.

—ఎ. మంజునాథ్ (హైద్రాబాద్)

రోత

—ఎస్. రవిశంకర్





### పైకి

ఓ ఆఫీసుకి ఫోన్ చేసి "రావుగారు వున్నారా?" అని అడిగితే 'లేరండి' అన్న సమాధానం వచ్చింది.

"ఎక్కడికి వెళ్ళారు?"

"పైకెళ్ళారండి"

"సారీ.... మై కండోలెన్సెస్" ఫోన్ పెట్టేశాడతను బాధగా.

నిజానికి పై అంతస్థులోని పై ఆఫీసరు పిలిస్తే వెళ్ళాడురావు అని ఆ తర్వాత తెలిసింది.

—ఎమ్ (హైద్రాబాద్)

తాపత్రయంలేదు. పొంగుతున్న యవ్వనం ఎవరినైనా పిచ్చెక్కించేటట్లుగా ఉన్నది.

"నీ పేరు"

"రాణి"

"నేనొక నవల వ్రాస్తున్నాను ఆ ప్రయత్నంలో కొన్ని ప్రశ్నలకు జవాబులు తెల్సుకొని నేను వెళ్ళిపోతాను. నాతో సహకరిస్తావని ఆశిస్తాను"

"అంటే మీకు ఏమీ అనుభవంలేదా?" అనుమానంగాచూస్తూ అడిగింది.

"లేదు"

తలవంచుకొని ఆలోచిస్తోంది రాణి.

"నిన్నీస్థితికి దిగజార్చిన పరిస్థితులేమిటి?" అడిగిన ప్రశ్నకు తలపైకెత్తలేదు

"ప్లీజ్ చెప్పురాణీ! నిన్ను చూస్తుంటే ఈ వృత్తిలో నువ్వు మానసికక్షోభ అనుభవిస్తున్నట్లు ముఖమే చెప్తున్నది. నువ్వు చదువుకొన్న యువతిలా నాకనిపిస్తోంది. దుర్భరమైన ఈ విషవలయంలో ఎలా చిక్కుకున్నావు?" ఆవేశంగా అడిగాడు.

ఆలోచనతో ఏదో గుర్తొచ్చినట్లు చటుక్కున లేచి, పెదవివిరిగించి, పూర్తిగా నగ్నంగా క్షణంలో తయారై కవ్విస్తూ ఆహ్వానించింది రాణి. ఈ హఠాత్పరిణామానికి సుందరావు నోటినుంచి మాటరాలేదు. అలవంతంగా చూపు మరల్చుకొంటూ- "నీకు ముందే చెప్పానుకదా! నేనలాంటి వాణ్ణికాదు. బటలేసుకో" అన్నాడు వెనుదిరిగి.

అంతే! వెనుకనించి అతన్నిగట్టిగా కౌగలించుకొన్నదిరాణి. సుందర్రావు శరీరంలో విద్యుత్ ప్రవహించింది. అతని శరీరమంతా స్పృశిస్తూ తనవైపుకు తిప్పుకొందిరాణి. ఆవేశంగా ముఖమంతా ముద్దులతో నింపింది. ప్రతిఘటిస్తున్న సుందర్రావు ముఖాన్ని గుండెల్లో దాచుకొంటూ ఉక్కిరిబిక్కిరిచేసింది. గాలి స్తంభించింది. మనసులో మూలదాగి ఉన్న కోరిక విజృంభించింది .... పడగలు విప్పింది .... సుందర్రావుశీలాన్ని కోల్పోయినాడు. బొమ్మసిల్లివాలేసిపడుకున్న సుందర్రావు చేతులను మెల్లగా విడిపించుకొని, చీరకట్టుకొంటూ, తృప్తితో, కసితో నిండిన చూపులతో చూస్తూ.

"నేను ఇంటర్ చదువుతున్న రోజుల్లో పెళ్ళిచేసుకొంటానని కల్లబొల్లి కబుర్లుచెప్పి ప్రేమించిన దుర్మార్గుడు నన్ను బలి తీసుకున్నదే కాకుండా, తన ప్రతి రూపాన్నికూడా మోయమని, మిగిల్చి, పారిపోయి మరో యువతిని పెళ్ళిచేసుకున్నాడు. తినడానికి లేకపోయినా, సత్సాంప్రదాయాలకు ప్రాణమిచ్చే మాకుటుంబ పెద్దలు నన్ను ఆత్మహత్యచేసుకొమ్మని ఇంటికు నిర్దాక్షిణ్యంగా గెంటారు. ఆ ప్రయత్నం విఫలమవడమేకాక, దాదాపు సంవత్సరం పైనుంచీ ఈ బోనులో చిక్కుకున్నాను. కనీసం ప్రతిస్త్రీ కోరుకునే మాతృయోగం ఉన్నదని ఎంతో సంతోషించాను. కాని ఆబార్షను అయింది. నెమ్మదిగా జీవితంతో రాజీపడ్డాను. అప్పట్నుంచీ మొగజాతి అంటే తీవ్రమైనద్వేషం .... అసహ్యం .... కాని నిస్సహాయురాలను ఏమీ తెలియని అమాయకుడి శీలాన్ని హరించానన్న తృప్తి నాకు ఈ రోజు మిగిలింది. సారీ రచయితగారూ! ఇదిగో నోట్ చేసుకోండి" అంటూ క్రిందపడి ఉన్న డైరీనితీసి మంచంపై విసిరి హేళనగానవ్వుతూ వెళ్ళిపోయింది.

ఆమె విచిత్ర మనస్తత్వానికి సుందర్రావు ముఖంనిండా ప్రశ్నార్థకాలే!!!

* * *

దాదాపు మూడువందల అరవై రోజులు




దాటాయి. ది గ్రేట్ సుందర్రావు.... అదే ప్రముఖ నవల మొదలు పెట్టినరచయిత.... పాపం నవలపూర్తిచేయలేకపోయాడు. ఎందుకంటే తన జీవితమూ ఒక కథలా ముగియడంతో (శీలాన్ని కోల్పోవడంతో) తను కొంతవరకురాసిన నవలను మూలకు విసిరికొట్టాడు

వేశ్య పొందులేని రోజు సుందర్రావుకు పిచ్చెక్కినట్టుగా ఉంటోంది. సంపాదిస్తున్న ఆ కొద్దిపాటి సొమ్మునూ, వేశ్యలకూ, మందులకూ చాలక అప్పుల్లో మునిగితేలుతున్నాడు

ఒకరోజు—

వేశ్యగృహంనుంచి బయటకువచ్చి తృప్తిగా సిగరెట్టు వెలిగించి నెమ్మదిగా బయలుదేరాడు సుందర్రావు. సమయం పదకొండున్నర. రాత్రి సమయం. చలిగాలిరివ్వున కొడుతోంది. రోడ్లన్నీ దాదాపు నిర్మానుష్యంగా ఉన్నాయి.

"ఏమండోయ్ మిమ్మల్నే" అన్న పిలుపుకు వెనుదిరిగిచూశాడు.

ఎవరో యువకుడు సన్నగా అందంగా ఉన్నాడు. బ్లాక్ టెరీన్ ప్యాంటుపై క్రీం వైట్ కలర్ షర్టు నీట్ గా టక్ చేశాడు. నల్లని షూ నిగనిగలాడుతోంది. ఎంతో ప్లీజింగ్ మేనర్స్‌తో ఉన్నాడు. భుజానికి గుడ్డసంచీ వ్రేలాడుతోంది. అందులో కొన్ని పుస్తకాలున్నాయి.

"మీతో మాట్లాడాలి. మీ కభ్యంతరం లేకపోతే ఫైవ్ మినిట్స్ ప్లీజ్!"

"రండి అలా కూర్చుందాం" రోడ్డుప్రక్కగా పెంచిన లాన్‌లోవేసిన సిమ్మెంట్ బెంచీపై కూర్చున్నారిద్దరూ!

"నా పేరు కుమార్! బియ్యే గ్రాడ్యుయేట్‌ని. ఎమ్మే ప్రైవేటుగా చదువుతున్నాను. రచనలు చెయ్యడం నా హాబీ. సంక్రాంతి నవలల పోటీకి మంచి నవల రాసే ప్రయత్నంలో వేశ్యల జీవితాలను ఇతివృత్తంగా తీసుకున్నాను కాని ఐడియాలు రావడంలేదు వేశ్యలను 'ఇంటర్వ్యూ' చేస్తే కొంతవరకూ ఐడియాలు రావచ్చని నాల్గు రోజుల్నించీ వేశ్యాగృహాల వెంబడి తిరుగుతున్నాను. కాని ధైర్యం చాలక లోపలికి వెళ్ళి ఇంటర్వ్యూ చేయలేకపోతున్నాను. ఈ రోజు ప్రయత్నంలో మీరు లోనించి వస్తుంటే, మీరు చదువుకున్న వ్యక్తిలా కన్పించారు. మొదటగా మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తే కొన్ని విషయాలైనా తెలుస్తాయనే ధైర్యంతో మిమ్మల్ని వెంబడించాను. నాలో ఏమైనా తప్పుంటే క్షమించండి" చిర్నవ్వుతో చెప్తూ రిక్వెస్టింగ్‌గా చూశాడు.

జాలిగా చూశాడు సుందర్రావు అతన్ని. మరో సిగరెట్ వెల్గించి ఆఫర్ చేశాడు "నో! థ్యాంక్స్" అన్నాడు ఆ యువకుడు.

"మీ అభిరుచికి మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీ కిలా ప్రేరణ పొందడానికి కారకులెవరో చెప్తారా?" గుండెల్నిండా పొగ పీల్చి, వదులుతూ అడిగాడు సుందర్రావు

"ఎవరూ కాదు. డాక్టర్ ప్రమీలాకపూర్ ఎంతో రీసెర్చిచేసి ఆమె వ్రాసిన 'ది ఇండియన్ కాల్ గరల్స్' నవల చదివి నేను ప్రభావితుడినయ్యాను".

"సరే వినండి. నా పేరు సుందర్రావు బి.కాం గ్రాడ్యుయేట్‌ని. రచనలు చెయ్యడం నా హాబీ!"

"వ్హాట్ ?" హుషారుగా చూశాడు ఆ యువకుడు. వెంటనే సంచిలోనున్న పుస్తకం తీసి నోట్ చేసుకున్నాడు.

కావే జరిగిన సంఘటనలన్నీ చెబుతున్న సుందర్రావుని భయంగా చూశాడు ఆ యువకుడు.



మురిపెట్లు

కాయాదు, విజయలక్ష్మి, పద్మావతి ఓ చోట చేరారు తమ తమ భర్తల గురించి మాట్లాడుకుంటున్నారు

"ఎంత చిన్న పనికి యినా సరే మా ఆయన నన్ను కేకేస్తారు" అంది గొప్పగా కాయాదు

"ఇంకా నయం ... మా ఆయనకి చొక్కా కుట్టుకోడానికి సూదిలో దారం కూడా నేనే ఎక్కించి ఇవ్వాలి." అంది విజయలక్ష్మి.

"సరేలే.... మా ఆయనయితే మజ్జిగలో తోడు ఎంత వెయ్యమంటావే అంటూ గావుకేక పెడతారు" అంది పద్మావతి

—ఎ. విజయ నిర్మల (నాగర్ కర్నూలు)

ముఖ్యంగా రాణితో జరిగిన సంఘటన విన్న ఆ యువకునికి దడపుట్టింది. ఎంతో బుద్ధిమంతుడైన సుందర్రావు శీలాన్ని కోల్పోవడం ఆ యువకునిపై తీవ్ర ప్రభావాన్ని కలుగజేసింది. హాయిగా కథలు వ్రాసుకోక, ఎందుకొచ్చిన ఈ పరిశోధన? ఇల్లూ, ఒళ్ళూ గుల్లయిపోయిన సుందర్రావుని చూసి ఏ రకంగా సానుభూతి చెప్పాలో అర్థంకాలేదు ఆ యువకునికి.

నెమ్మదిగా పుస్తకం మూసి సంచీలో పెట్టి జిప్ బిగించాడు.

బేలగా చూస్తున్న ఆ యువకుడ్ని చూసి నవ్వొచ్చింది సుందర్రావుకు. ఆ నవ్వే క్రమంగా పెద్దదై, ఇంకా గట్టిగా నవ్వుతున్నాడు.

భయంగా దిక్కులు చూశాడు.

నెమ్మదిగా జారుకుంటున్న ఆ యువకుని చూచి నవ్వు ఆపి, "ఏమండోయ్! భయపడకండి. మీకు అలా జరగదనే ఆశిద్దాం! కనుక నాకన్నా, వాళ్ళనే డైరెక్టుగా ఇంటర్వ్యూచేస్తే మీకు మంచి ఐడియాస్ వస్తాయి. కావాలంటే నేను గైడెన్స్ ఇస్తాను" అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న సుందర్రావుని చూసి, రెండు చేతులూ జోడించి—

"వద్దు స్వామీ! నన్నిలా బ్రతకనీ!" వెనక్కి తిరిగి చూడకుండా పరుగెడ్తున్న ఆ యువకుడ్ని చూసి తెరలు తెరలుగా నవ్వొచ్చింది పూర్ సుందర్రావుకు *


జన్మదిన సంచిక మరో ప్రత్యేక ఆకర్షణ!

బొరెట్ లా...ఫ్!

మీ అభిమాన రచయిత

సరికొత్త ఫీచర్!